క్లుప్తంగా

వాసవీ మాత జయంతి



శృంగవృక్షంలో ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్యులు

పాలకోడేరు: వాసవీ మాత జయంతి ఉత్సవాలను స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ మాత విగ్రహానికి పూలమాలల వేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చలంచర్ల సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రఘు, ఎ.రంగా, సోము వెంకట రావు, గ్రామ సంఘ అధ్యక్షుడు గ్రంధి రాజా, సెక్రటరీ సోము రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పూర్ణా రావు, యానాది శెట్టి పాల్గొన్నారు.

వైభవంగా వాసవీమాత రథోత్సవం



రాయకుదురులో పూజలందుకున్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

వీరవాసరం: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవార్ల రథోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రాయకుదురు ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన చేపట్టారు. శ్రీ వాసవీ మాత ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవార్లను మేళ తాళాలతో, బాణాసంచా కాల్పుల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నార్కేడమిల్లి సుబ్బయ్య గుప్తా, పచ్చిగోళ్ళ శ్రీనివాస గుప్తా, సింహాద్రి సాయి రాజేష్, పచ్చిగోళ్ళ పూర్ణచంద్రరావు, నార్కటఏల్లి ఏడుకొండలు, పచ్చిగోళ్ళ చంద్రశేఖర రావు, పి.నగేష్, అన్నదాత రామకృష్ణ, పవన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అతిరాత్ర మహాయాగానికి దాతల విరాళం



అన్నదానానికి విరాళం అందిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న అతిరాత్ర మహాయాగానికి దాతలు సహకారం అభినందనీయమని పర్యవేక్షకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. అన్నదాన నిమిత్తం ప్రముఖ పారిశ్రామిక వేత్త కాకులపాటి రాధాకృష్ణ రూ.2.50 లక్షలు, చిలుకూరి వెంకట నరసింహరాజు రూ.లక్షా 25 వేలు, ఆనంద ఫౌండేషన్ ఒక రోజు యజ్ఞం, అన్నదానం ఖర్చును సంపూర్ణంగా అందించారని రంగసాయి తెలిపారు. ఈ యజ్ఞంలో గ్రహ దోషా నివారణలకు వస్తూ దోశ నివారణలకు, సంతాన ప్రాప్తి కొరకు పూజలు చేస్తున్నట్లు చెప్పారు.

పోలీసుల తనిఖీలు



కొవ్వాడ అన్నవరంలో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని కొవ్వాడ అన్నవరం గ్రామంలో ఆదివారం ఉదయం నుంచి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రూరల్ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలతో సోదాలు నిర్వహిస్తున్నట్లు సీఐ వై.సత్యకిషోర్ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే మహిళా కానిస్టేబుల్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ సోదాల్లో రూరల్ ఎస్సై జి. రాజు, హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

25 మోటారు సైకిళ్ల స్వాధీనం



చెరుకువాడలో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ రజనీకుమార్, ఎస్సై సుభానీ

పెనుగొండ: పెనుగొండలో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్‌లో 25 మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్సై ఎస్‌కే సుభానీ తెలిపారు. ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి సీఐ నక్కా రజనీకుమార్ ఆధ్వర్యంలో ఆచంట ఎస్సై డి.రాజ్‌కుమార్‌తో కలిసి సర్కిల్ పరిధిలోని సిబ్బందితో చెరుకువాడలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు వివరించారు. సరైన ధ్రువపత్రాలు లేని మోటారు సైకిళ్ల స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కి తరలించినట్లు తెలిపారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



శ్రీవేంకటేశ్వరస్వామివారికి చందన అలంకరణ చేస్తున్న దృశ్యం



చందన అలంకరణలో శ్రీపద్మావతి అమ్మవారు

స్వామి, అమ్మవార్లకు చందనాలంకరణ

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం జువ్వలపాలెం రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలుత శ్రీవేంకటేశ్వరస్వామి వారికి, పద్మావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక చందన అలంకరణ చేశారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె అలంకరణలో చేశారు. దేవస్థానం చైర్మన్ మంతెన రామ్‌కుమార్‌రాజు దంపతులు, గాదిరాజు సాయికుమార్ రాజు దంపతులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రుద్రరాజు గంగ శ్రీదేవి, దేవస్థానం ధర్మకర్తలు ,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

చెన్నరంగనిపాలెంలో...

పట్టణంలోని చెన్నరంగనిపాలెంలో వేంచేసి ఉన్న అలివేలు మంగ శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి



స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

33వ వార్షిక కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కుక్కల కోటేశ్వరరావు భవ్య దంపతులచే దేవస్థానం నిర్వాహకులు వెంకట సుబ్బారావు ప్రత్యేక పూజలు జరిపించారు. గత 32 ఏళ్లుగా స్థానికులు, దాతల సహకారంతో స్వామివారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా జరుపుతున్నామని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు కండిబోయిన వెంకటరెడ్డి, మల్లుల శ్రీనివాసరావు, సత్య ప్రకాష్ శిలబోయిన శ్రీనివాస్, వీరవల్లి యోగేంద్ర సీతారామప్రసాద్, రంగారావు, పాల దాసు, పితాని సోమరాజు, బుక్క వెంకటరమణ సీతారామ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రేమ, విశ్వాసమే మనల్ని గెలిపిస్తాయి

ఆకివీడు: ప్రేమ, విశ్వాసమే మనల్ని జీవితంలో గెలిపిస్తాయని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్థానిక ధర్మాపుర అగ్రహారంలోని చర్చి ఆవరణలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాలును ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలోని సుమారు 250 మంది ఆడపడుచులకు ఆమె చీర, జాకెట్ ముక్కలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ కటికతల జాన్ వెస్లీ మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహకరించిన ఐఆర్ఎస్ ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ మరపట్ల విజయ్‌కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు భమిడిపాటి సూర్య భాస్కరరావు, కేవీఎల్ నర్శింహరావు, ఎండీ.మస్తాన్, జేఎస్సార్, కటికతల మోషే, జామి శ్రీనివాస్, రామకూరి సంపతరావు కుటుంబం, లాజర్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గేదల



ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి

అప్పారావు, దొడ్డి జగదీష్, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎండీ.ఆలీ, సంఘ సీ.ఆర్ యు.సుంద రరావు, పాస్టర్ సీహెచ్ జార్జి, ప్రసంగీకులు, జీ.సంజీవరావు, కటికతల సువర్ణరాజు, సంఘ పెద్దలు కొడవ శ్యామ్‌బాబు, గోడి కుమార్, కటికతల మోషేరాజు, నైనాల బాల ఏసు,బూరగ దిలీప్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

రైతుల్లో దడ పుట్టిస్తున్న వాతావరణం

ఆకివీడు: దాళ్వా సాగు ఆలస్యం కావడంతో మాసూళ్లు మే నెలాఖరు వరకూ కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో వాతావరణం ఇబ్బందులకు గురిచేయదని రైతులు భావించినా గత మూడు రోజులుగా పడుతున్న చెదురుమదురు వర్షాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. అకాల వర్షాలకు పండిన పంట అతలాకుతలమైపోతుందని వాపోతున్నారు. యంత్రాలతో కోసిన ధాన్యాన్ని గట్టుపైకి తీసుకువచ్చి ఆరబెడుతున్న తరుణంలో ఒక్కసారిగా వాతావరణం మేఘావృత్తమై చినుకులు పడటంతో ధాన్యం ఒబ్బిడి చేయలేక తడిసిపోయే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన చెందుతున్నారు. ప్రకృతి కనికరించకపోతే వేలాది రూపాయల నష్టం



స్థానిక అయిభీమవరం రోడ్డులో యంత్రంతో కోసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

వాటిల్లుతోందని చెబుతున్నారు. ఒబ్బిడి చేసిన ధాన్యాన్ని మిల్లులో సకాలంలో తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పెళ్లి పేరుతో మోసగించిన వ్యక్తిపై ఫిర్యాదు

పాలకోడేరు: పెళ్లిపేరుతో మోసగించిన వ్యక్తిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపిన వివరాలివి. మైప గ్రామానికి చెందిన కర్తాక కార్తీక్ అనే వ్యక్తి తనను పెళ్లిచేసుకుంటానని నమ్మించి రెండేళ్లుగా శారీరకంగా లోబర్చుకున్నాడని, ఇప్పుడు పెళ్లికి నిరాకరిస్తున్నాడని, ఇందుకు అతని తండ్రి ఆనంద్ కూడా సహకరిస్తున్నాడని యువతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కోరుకొల్లు మాజీ సర్పంచ్ అదృశ్యంపై ఫిర్యాదు

పాలకోడేరు: కోరుకొల్లు మాజీ సర్పంచ్ గాదిరాజు అన్నపూర్ణ (40) అదృశ్యంపై ఆమె భర్త గొల్లలకోడేరుకు చెందిన జీవీకేఎస్ రాజు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నాళం శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. అన్నపూర్ణ ఈనెల 11వ తేదీన శ్రీకాళహస్తి యాత్రలకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని ఫిర్యాదులో రాజు పేర్కొన్నారు. ఆమె ఆచూకీ తెలిసినవారు తమకు సమాచారం అందించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

విద్యార్థిని కంటి పరీక్షకు సహాయం

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థిని కంటి వైద్యం నిమిత్తం పట్టణ వాకర్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం స్థానిక కుళాయి చెరువు గట్టు వద్ద వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు తటవర్తి సుధాకరరావు విద్యార్థిని చవ్వాని మేరికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సుధాకరరావు మాట్లాడుతూ స్థానిక బీఆర్ఎంవీ పురపాలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మేరి కంటి సమస్యతో బాధపడుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారన్నారు. చదువుకునేటప్పుడు ఇబ్బందులు పడుతుందన్నారు. కంటి చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక సమస్యలు తలెత్తడంతో క్లబ్ నుంచి ఆర్థిక సహాయం అందించామన్నారు. క్లబ్ సెక్రటరీ షేక్



వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

పీర్‌సాహెబ్, ట్రెజరర్ పోతుల ఉమాశంకరరావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, బొలిశెట్టి నాగరాజు, మేకా త్రిశూలపాణి తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడు సత్యనారాయణకు సత్కారం

పాలకొల్లు అర్బన్: రంగస్థలమే ఊపిరిగా భావించి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను మెప్పించిన సత్యనారాయణ తన జీవిత కాలంలో మరిన్ని సేవా పురస్కారాలు అందుకోవాలని గ్రామ ఉపసర్పంచ్ విశ్వనాధం పేరయ్య, ఎంపీటీసీ సభ్యుడు శాగ సత్యనారాయణ కోరారు. నరసాపురానికి చెందిన రిటైర్డు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి కడలి సత్యనారాయణ ఇటీవల ఊటీలో భారత కళారత్న, గౌరవ డాక్టరేట్‌తో పాటు విజయవాడలో దాసరి కళారత్న అవార్డులు స్వీకరించిన సందర్భంగా దగ్గులూరు కళాకారుల ఆధ్వర్యంలో దగ్గులూరు చేనేత సొసైటీ భవనంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ప్రముఖ కవి, రచయిత లింగం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ సప్పరపు కోటేశ్వరరావు, అందే కోటి వీరభద్రరావు, మానాపురం సత్యనారాయణ, వేగేశ్న సత్య



దగ్గులూరులో కళాకారుడు సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

నారాయణరాజు, దాడి సాంబమూర్తి, శలా విశ్వనాథం, చల్లా మల్లికార్జునరావు, చల్లా మల్లేశ్వరరావు తదితరులు సత్యనారాయణ కళా సేవను ప్రశంసించారు. దగ్గులూరు కళాకారులు చల్లా శ్రీను, తాళ్ల కోటి నరసింహ మార్లింగం శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

భీమవరం: భీమవరం మానవతా సాంఘిక సేవా సంస్థ, భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య యువజన సంఘ భవనంలో ఆదివారం ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా మానవతా సంస్థ అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు మాట్లాడుతూ విద్య ద్వారానే పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని, అందుకు ప్రతిభ గల విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో మానవత పేరిట ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంస్థ అధ్యక్షుడు బుద్ధరాజు వెంకటపతి రాజు, డైరెక్టర్ ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ భీమవరం పట్టణ, మండలంలోని పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన 29 మందికి రూ.44 వేల నగదు అవార్డులతో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కారుమూరి నరసింహమూర్తి (బాబు), ఎంఈఓ రామకృష్ణ, బీహెచ్ సీతారామరాజు, సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చేకూరి ఝాన్సీ, మానవతా సభ్యులు పాల్గొన్నారు.



భీమవరం: ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

విద్యార్థులకు సత్కారం

పాలకోడేరు: శ్రీవాసవి మాత జయంతి పురస్కరించుకుని పదో తరగతి, ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. శృంగవృక్షం హైస్కూల్‌లో చదివి మండలంలోనే ప్రథమ స్థానం సాధించిన ముగ్గళ్ళ జస్వంత్, ద్వితీయ స్థానం సాధించిన లోకేష్, తృతీయ స్థానం సాధించిన రాజశేఖర్, కృష్ణమూర్తి, కూర్మాల సంతోష్, ఇంటర్‌లో



పాలకోడేరు: ఇంటర్‌లో మండలంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన సుదీప్తిని సన్మానిస్తున్న దృశ్యం



పాలకోడేరు: పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన జస్వంత్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఫస్ట్ ర్యాంక్ సాధించిన సుదీప్తిలను సత్కరించారు. విద్యార్థులకు కందుల అరుణసంధ్య, కూర్మాల మురళి, నాగరాజు, గ్రంధి రాజా నగదు బహుమతులు అందజేశారు. కందుల చరణ్ దీప్, సహస్ర, పెన్నులు అందించారు. తొలుత వాసవీ మాతకు అభిషేకం, కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సేవలను శృంగవృక్షం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాశీ జగన్నాథం కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు గ్రంధి రాజా, ప్రధాన కార్యదర్శి సోము రామకృష్ణ, అత్యం వాసు, పూర్ణారావు.,యానాది శెట్టి, కూర్మాల కాశీ, కుసుమ గుప్త, కూర్మాల నరసింహారావు, శ్రీనివాసరావు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

సాధారణ విధులపై దృష్టి పెట్టాలి

నరసాపురం: అన్ని శాఖల అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సూచించారు. ఎన్నికలు పూర్తయిన సందర్భంలో ఉద్యోగులు సాధారణ విధులపై దృష్టి పెట్టాలని చెప్పారు. పారిశుద్ధ్యం, వీధిలైట్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. వేసవి దృష్ట్యా పట్టణంలో మంచినీటి ఇబ్బందులు ఏర్పడకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

కేశవస్వామి కల్యాణం.. కమనీయం

యలమంచిలి: స్థానిక కేశవస్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి సప్తాహ్నిక కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వైశాఖ ఏకాదశి పుణ్య తిథిలో ఆదివారం తెల్లవారుజామున దేవేరుల కల్యాణం అర్చకులు వాడపల్లి గోపాలకృష్ణమాచార్యులు బ్రహ్మత్వంలో నిర్వహించారు. ఏడు రోజులపాటు కల్యాణోత్సవాలు జరుగుతాయని ఈవో సతీష్‌కుమార్ తెలిపారు.

పాలకొల్లు-మచిలీపట్నం సర్వీసులకు స్పందన

నరసాపురం: పాలకొల్లు-మచిలీపట్నం మధ్య గత ఏడాది నుంచి తిప్పుతున్న బస్సు సర్వీస్‌లకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ సుబ్బన్నరెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సర్వీస్‌లు ఉదయం 5.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకూ ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు తిరిగేలా చర్యలు చేపట్టామని చెప్పారు. పాలకొల్లు, నరసాపురం, మొగల్తూరు మీదుగా ఈ సర్వీస్‌లు నడుస్తున్నాయని తెలిపారు. నరసాపురం డిపో నుంచి 5 బస్సులు, మచిలీపట్టణం డిపో నుంచి 5 బస్సులు తిప్పుతున్నామన్నారు. ఈ వేసవిలో రద్దీని బట్టి స్పెషల్ బస్సులు తిప్పడానికి ప్రణాళిక తయారు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఆర్ సుబ్బన్నరెడ్డి తెలిపారు. ఆర్టీసీ సర్వీసులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

వాలమర్రులో వెంకన్న కల్యాణం

పాలకొల్లు అర్బన్: వాలమర్రులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత నడింపల్లి సత్యనారాయణరాజు-లీల దంపతులతో అర్చకస్వామి పెద్దింటి మణికిరణ్ బ్రహ్మత్వంలో స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వాలమర్రు, కాపవరం, కొమ్ముచిక్కాల తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకం

ఉండి: కార్మికుల సంక్షేమం కోసం తన యావదాస్తిని, జీవితాన్ని ధారబోసిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జేఎన్వీ గోపాలన్ అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్థంతిని పురస్కరించుకుని ఉండిలోని ప్రజాసంఘాల భవనం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెదపుల్లేరు రోడ్డులోని సొసైటీ రైస్‌మిల్లు వద్ద కార్మిక సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ సుందరయ్య సంపన్న కుటుంబంలో పుట్టినా కార్మికుల కష్టాలను తనవిగా భావించి వారికి అండగా నిలిచిన ఆదర్శమూర్తి అని అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం కోసం మహాత్మగాంధీ వెనుక నడిచిన పోరాటయోధుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్, కొట్టాడ వెంకటేశ్వరరావు, రీర్ల శేషు, కిల్లారి తవిటినాయుడు, కలిదిండి



ఉండి: సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



ఆకివీడు: వెలంపేట రామాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సూర్యనారాయణరాజు, నక్కా వెంకటేశ్వర్లు, నిమ్మతి కిశోర్, వీరవల్లి శ్రీనివాసరావు, చిట్టి అన్నవరం, మోపిదేవి రాము, చీర్ల శ్రీనివాస్, రామకూరి వెంకటరత్నం, కొల్లి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లిన సుందరయ్య

ఆకివీడు: పార్లమెంట్‌కు తొలిసారిగా సైకిల్‌పై వెళ్లిన మొట్టమొదటి వ్యక్తి దివంగత పుచ్చలపల్లి సుందరయ్య అని సీఐటీయూ జిల్లా నాయకులు జేఎన్వీ. గోపాలన్ అన్నారు. సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక వెలంపేట రామాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని సీపీఎం సీనియర్ నాయకులు బొక్కా సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం సుందరయ్య నిత్యం పరితపించేవారన్నారు. ఆయన జీవితమంతా పేదల కోసమే త్యాగం చేశారనన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, సందక ఉదయ కుమారి, సూరిబాబు, డొకల లక్ష్మి, రవితేజ, బొడ్డుపల్లి రాంబాబు, బొక్కా వర్మ, గేదల ధనుష్, లావణ్య, షేక్ వల్లీ, బలరాం, బీ.కల్యాణ్ పాల్గొన్నారు.